
www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక

Published from : Hyderabad    హైదరాబాద్    సంపుటి :10    సంచిక :168    ఆదివారం 26 జనవరి 2025    పేజీలు :04    వెల : 2.00






## పెన్ గన్ క్యాలెండరు ను ఆవిష్కరించిన పులి మామిడి రాజు




సదాశివ పేట,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : సదాశివపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం రోజున ఉదయం 10 గంటలకు పెన్ గన్ క్యాలెండర్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన స్వహస్తాలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ పెన్ గన్ పత్రిక స్థాపించిన కొద్ది రోజుల్లోనే ప్రఖ్యాతి చెందిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నరసింహులు ఆధ్వర్యంలో ఈ కాలమాణిని చక్కగా రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలకు చక్కటి వాస్తవ నిజాలను నిర్భయంగా, సామాజికపరమైన, న్యాయపరమైన వార్తలను అందిస్తున్నందుకు గాను ఎడిటర్ రాయికోటి నర్సిములును ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షబ్బీర్, పెన్ గన్ రిపోర్టర్ రమేష్, ప్రమోద్, పరమేశ్వర్, తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## రాంపూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే



చేర్యాల,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం రాంపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ బాల్య దశ సంరక్షణ,విద్య(ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్)దినోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభను గురించి వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ...2030 సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య,పిల్లల సమగ్ర అభివృద్ధి,సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.తద్వారా చిన్నారులు ఒకటవ తరగతిలో చేరేందుకు సిద్ధంగా ఉంటారన్నారు.అన్ని అభివృద్ధి క్షేత్రాలతో గరిష్ట ఫలితాలను సాధించడమే పూర్వ బాల్య దశ సంరక్షణ,విద్య( ఈసీసీఈ) యొక్క సమగ్ర లక్ష్యం అన్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రం చిన్నారులను ఆకర్షించేలా రకరకాల బొమ్మలు వస్తువులతో అలంకరించారు.ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ గురించి,బాలింతలకు,గర్భిణి బాలింతలకు,స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు.విద్యతో పాటు ఆటపాటల వలన పిల్లలలో శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సమతుల్య,నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యను కూడా అందించడం జరుగుతుందన్నారు.చిన్నారులతో పాటు బాలింతలు,గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలను,మెడికల్ డిపార్ట్మెంట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయమ్మ,చిన్నారుల తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధం




నారాయణ ఖేడ్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ శ్రీను అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటు యొక్క ప్రాముఖ్యతను స్టూడెంట్స్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు హక్కు ఉపయోగించుకుని శక్తివంతమైన భారతాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం

**- ప్రారంభంలోనే వాడి వేడిగా సాగిన సర్వసభ్య సమావేశం**

**- మరో డంపింగ్ యార్డ్ గురించి చర్చ**




సదాశివపేట,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘం యొక్క చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ యొక్క విధులు నేటితో ముగియటుండటంతో పురపాలక సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సభలో పలు అంశాలపై చర్చ జరగడంతో ఒకరికొకరు మాట మాటాలతో వాడి వేడిగా చర్చ ప్రారంభం జరిగింది. పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డ్ నిండడంతో మరో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలమైన డబుల్ బెడ్ రూమ్ పర్స ప్రాంతంలో వేయడానికి ప్రతిపాదన చేయడం జరిగింది. ఈ ప్రతిపాదనలో డంపింగ్ యార్డ్ మార్చడానికి బదులుగా దానిని రీసైకిలింగ్ చేసే పద్ధతి చేస్తే డంపింగ్ యార్డ్ యొక్క స్థల మార్పు జరగదని తెలిపారు. ఈ సమావేశంలో మరో అంశమైన కుక్కల బెడద గురించి, అవి ప్రజలను మరియు పాఠశాల వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వార్డ్ కౌన్సిలర్ తెలియజేశారు. కుక్కల బెడద గురించి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. అలాగే అగ్నిమాపక కార్యాలయం వద్ద ఉన్న సులబ్ కాంప్లెక్స్ వాడుకలో లేదని ,అందులో వ్యాపారానికి వినియోగించడం జరుగుతుందని తెలుపడం జరిగింది. ఈ అంశానికి సంబంధించిన సులబ్ కాంప్లెక్స్ వారిని పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ చర్చలు అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పట్టణానికి అభివృద్ధికి తోడ్పడినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్ మరియు మున్సిపల్ కమిషనర్ ఉమా వార్డు కౌన్సిలర్లను శాలువాతో సన్మానించడం జరిగింది. తదుపరి సమావేశానికి హాజరైన పత్రికా విలేకరులకు కూడా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పురపాలక పాలకవర్గ పదవీకాలం




బొల్లారం ,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : మున్సిపాలిటీ తాత్కాలిక మున్సిపాలిటీ భవనంలో బొల్లారం ఛైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పురపాలక ముగింపు సన్మానసభ. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,,కమిషనర్ మంగతయారు,పాలక వర్గ సభ్యులను శాలువ లతో మేమేంటోలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ శ్రీ మతి కొలన్ రోజా బాల్ రెడ్డి,మాట్లాడుతూ నా ఈ పదవీకాలం లో నాకు ఎంతో సహకరించిన వారు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ మెదక్ ఎంపీ కె ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి బొల్లారం అభివృద్ధి కి ఎంతో సహకరించిన మా పఠాన్ చేరు శాసన సభ సభ్యులు గూడెం .మహిపాల్ రెడ్డి లకు హృదయం పూర్వక ధన్యవాదాలు ,కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు ఈ సందర్భంగా నా ఈ ఐదు సంవత్సరాల పదవి కాలంలో నాతో పాటు అన్ని కార్యక్రమాలలో సహకరించిన పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.అలానే నా ఈ ప్రయాణం లో కృతజ్ఞతతో ఉండాల్సిన వారు ఎవరు అంటే కరోన కాలంలో మరియు ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమంలో అయిన కాదు అనకుండా నాతో పాటు ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన మున్సిపాలిటీ సిబ్బందికి,శానిటేషన్ వర్కర్స్ కి, వైద్య అధికారులకు, డాక్టర్లు,ఆశ వర్కర్స్ కి,ఏ ఎన్ ఎం లకి, మెప్మా మెంబెర్స్,ఆర్ పి లకు, పోలీస్ శాఖ అధికారులకు, అంగన్వాడీ టీచర్స్ కి ,బిల్ కలెక్టర్లుకు,వార్డ్ ఆఫీసర్ల లకు, వాటర్ బోర్డ్ వారికి,విద్యుత్ శాఖ వారికి ,ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ,అలానే బొల్లారం అభివృద్ధి కి తమవంతుసహకారం అందించిన పరిశ్రమ యాజమాన్యం వారికి నాకు నా కుటుంబన్నీ ఆదరించి ,ఆశీస్సులు అందించే బొల్లారం ప్రజలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.. ఈకార్యక్రమంలో కమిషనర్ మంగతయారు,కౌన్సిలర్లు వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి వేణు పాల్ రెడ్డి,హనుమంత్ రెడ్డి సాయి కిరణ్ రెడ్డి ,బి.సంధ్య జైపాల్ రెడ్డి,సరితా శ్రీకాంత్ రెడ్డి,బీరప్ప యాదవ్ ,. సతీష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,.బాలమణి రత్నం, ప్రభు నాయక్ , కో ఆప్షన్ మెంబర్స్, ,ఆర్ ఓ నర్సింహులు, ఏ ఈ కిష్టయ్య, మున్సిపాలిటీ సిబంది, వార్డ్ ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు,బిల్ కలెక్టర్లు,సిబంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**- ఎంపీ సురేష్ సెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



కల్హేర్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : వైద్యం విద్య రంగానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. వారు శనివారం నాడు కల్హేర్ మండలంలోని మార్డి గ్రామంలో ఎన్ హెచ్ ఎం ద్వారా 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి మరియు ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించబోయే పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో పేదలకే ప్రాధాన్యత అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలకు మరియు ఇతర ఇందిరమ్మ ఇండ్లకు ఆసరా పింఛన్లకు రేషన్ కార్డులకు అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు.మరియు రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ పథకంలో పనిచేసి భూమిలేని రైతులకు సంవత్సరానికి 12,000 వేయిల రూపాయలను రైతులకు అందిస్తున్నామన్నారు, గత ప్రభుత్వం కేవలం వాళ్ల పార్టీకి చెందిన నాయకులకు మాత్రమే పథకాలను అందించేది కానీ మా ప్రభుత్వం అలా చేయకుండా ఏ పార్టీ వారైనా పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ఉద్దేశం అని ఎమ్మెల్యే అన్నారు. ఆయా పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి , తాజా మాజీ సర్పంచ్ బిజీ వీజీ లక్ష్మీనారాయణ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య, మాజీ ఎంపీపీ మల్లేశం, మచ్చేందర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్దొడ్డి తుకారం, టిపిసిసి సభ్యులు శంకరయ్య స్వామి,సాయిలు, సంగా రెడ్డి, పిటి సాయిలు,అనిల్ రెడ్డి,బొమ్మల రాములు,అలిగే జాన్, ఎరుకల రాములు,బ్యాగారి రాములు,మంగలి సాయిరాం, జనయ్య,కిట్టు, రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్ , మాసనపల్లి రమేష్,పండరి రెడ్డి ,దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీలు బండారి సాయిలు,నారాయణ బొమ్మల్, ఈశ్వర్,పెంటయ్య సెట్, నరేందర్,సంతోష్ రెడ్డి,అనిల్ సెట్,దేవదాస్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మరియు మార్డీ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ఆవిష్కరణ

**- ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ హైకోర్టు మాజీ ఏజీపీలు గౌతం కుమార్, వంశీకృష్ణ**




హైదరాబాద్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర రాజధాని నడిబొడ్డున తెలంగాణ సెక్రటేరియట్ సమీపంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్లో జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు మాజీ ఏజీపీలు ఎం గౌతమ్ కుమార్ (హోమ్ శాఖ), వంశీకృష్ణ (రెవిన్యూ), తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ జేఏసీ చైర్మన్, సోషల్ జస్టిస్ చైర్మన్ నాగుల శ్రీనివాస్ యాదవ్, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ కుమార్ గడిపే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల న్యాయవాదులు బోసు బాబు, తేజస్, ఇంద్రపల్లి వెంకటేష్ హాజరై నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం (జాతీయ మానవ హక్కుల కమిటీ)ఎన్ హెచ్ ఆర్ సి చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ద్వారా ఏదైనా సాధించవచ్చు అని అభిప్రాయపడ్డారు. సంస్థ బలోపేతంలో తాము కూడా భాగస్వాములమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు తోట రాజయ్య, పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శులు రామిండ్ల తిరుపతి, బొమ్మిడాల మురళి, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని నాగేశ్వర్ రెడ్డి, ఎండి సమీ గోగులమూడి హరికృష్ణ, పాత శ్రీనివాస్ యాదవ్, గోరపూడి భాస్కరరావు, వి వి కే ప్రసాద్, రాచకొండ కనకయ్య, జిల్లా అధ్యక్షులు మద్రపు నాగార్జున రావు (మేడ్చల్ మల్కాజిగిరి), తమ్మల్ల ఆంజనేయులు (రంగారెడ్డి), సాయి ప్రసాద్ యాదవ్ (మెదక్), పల్లె రాజు (సిద్దిపేట), వి నగేష్ (హనుమకొండ), మల్లెపల్లి సువర్ణ రెడ్డి (నారాయణపేట), బి హరీష్ కుమార్ (మహబూబ్ నగర్), ఎండి హబీబ్ (వనపర్తి), సిహెచ్ వెంకట్ (కొమురం భీం ఆసిఫాబాద్), ఎంఏ వకీల్ (నిర్మల్), ఎం ధర్మేందర్ (నిజామాబాద్), విజయ్ కుమార్ (భద్రాది కొత్తగూడెం), అనిల్ రెడ్డి (సిరిసిల్ల రాజన్న) ఇమ్మడి ప్రణయ్ (కరీంనగర్), గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అస్మత్ ఉన్నిసా, శోభారాణి, రామ్మూర్తి, అర్జున్ సింగ్, ఈశ్వరరావు, బబ్బురి వెంకటేష్ యాదవ్, పలు జిల్లాల ప్రధాన కార్యదర్శిలు ఎస్వి సురేష్ రెడ్డి, సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రవి గౌడ్, కాటం ప్రశాంత్ కుమార్, కోమండ్ల శ్రీనివాస్, దుర్గా పాండే, లావణ్య, సురవరం రాజేందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జంగార్ బౌలితాండలో ఘనంగా పాత పంటల జాతర



జహీరాబాద్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : డిడియస్ మహిళా సంఘాలు, పస్తాపూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 25వ పాత పంటల జాతరలో 9వ రోజులో భాగంగా శనివారం మొగుడంపల్లి మండలంలోని జంగా బౌలితాండలో పాత పంటల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం 11.30ని.లకు గ్రామస్తులు బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించినారు. జాతరలో భాగంగా ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపు గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. ఈ జాతరలో గ్రామానికి చెందిన చిన్న. పెద్ద అందరు కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొలిగేరి చంద్రమ్మ, డిడియస్ మాట్లాడుతూ పాత పంటలు పెట్టడం వలన మంచి తిండి దొరుకుతుంది, ఆ తిండి తినడం వలన మన ఆరోగ్యం మంచిగా ఉంటుంది. పశువులకు మేత దొరుకుతుంది. ఇది మన పేదవాళ్ళ జాతర అన్నారు. పూలమ్మ, డిడియస్ మాట్లాడుతూ పాత పంటల వలన భూమికి, మనుషులకు, జీవాలకు మంచిది. ఇది మన జాతర ఉద్దేశ్యం. డిడియస్ సంస్థ 40 సంవత్సరాలుగా చిరుధాన్యాల పంటల వ్యవసాయం మీదనే పని చేస్తుంది. భూమిని ఎట్లా కాపాడుకోవాలి, పాత పంటలను ఎట్లా కాపాడుకోవాలి అనే దాని మీద పని చేస్తుంది. స్వామి, మట్టి పరీక్ష నిపుణులు, డిడియస్ కెవికె మాట్లాడుతూ ఈ తాండలో అందరు రైతులు సజ్జ, సామ, కొర్ర, తైద, జొన్న, తొగరి, పంటలు పండిస్తున్నారు. అట్లానే సర్కార్ ఎరువులు వాడకుండా సేంద్రీయ ఎరువులు వాడాలి. కషాయాలు, పంచగవ్య, వంటి సేంద్రీయ ఎరువులు వాడాలి. డిడియస్ కెవికె తరపున మట్టి పరీక్షలు చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్వైజర్ విజయలక్ష్మి మరియు డిడియస్ సిబ్బంది చిన్న నర్సమ్మ, పూలమ్మ, చంద్రమ్మ, చుక్కమ్మ, బాలయ్య, నర్సిములు, ప్రహ్లాద్ గ్రామ కార్యకర్తలతో పాటు డిడియస్ – కెవికె మట్టి పరీక్ష నిపుణులు ఇ. స్వామి పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ శానుబై కి ఉమెన్ లెజెండ్ అవార్డు ప్రధానం




జహీరాబాద్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన మహిళా పోలీస్ శానుబై కి శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ రామకృష్ణ గౌడ్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ మరియు బక్కి కృష్ణ కలరత్న అవార్డు గ్రహీత కొమ్మూరి శ్రీనివాస్ చేతులు మీదుగా శానుబై మహిళా పోలీస్ కు రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా ఉమెన్ లెజెండ్ అవార్డు లభించిది..జహీరాబాద్ ప్రాతంలో ఆమె సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.విద్యార్థినిలకు అవగాహనా కార్యమాలు ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన,.షీ టీమ్ లో పని చేసి విద్యార్థినిలకు అనేక విధాలుగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్య పరిచారు. అందుకుగానుఈ అవార్డును అందజేసి ఆమెకు సన్మానించారు. ఈ సందర్భంగా శానుబై మాట్లాడుతూ నాకు ఉమెన్ లెజెండ్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉంది నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది అదేవిధంగా ఇకముందు మరింత ఉత్సాహంగా సామాజిక సేవలు చేస్తానని తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ**




ఝరాసంగం,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ పాఠశాలలో విద్యార్థులకు హైదరాబాదులోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ ఐ బృందం కళాశాల ప్రిన్సిపాల్ సిడి నాయుడు ప్రొఫెసర్లు బేబీ, నాగిని,కిరణ్మయి ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతి పూర్తయిన అనంతరం వారికి వివిధ కోర్సులపై ఉన్నత విద్యలో చేరడానికి పలు కోర్సులపై వివరించారు. విద్యార్థుల లకు ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సందీప్, చైతన్య, హరిప్రియ,రమేష్ మాజీ సర్పంచ్ రాజు స్వామి,రాజరత్నం దేవా పుత్ర తుల్జారాం, కార్తీక్ సతీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ గన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మోహీద్ పటేల్




నారాయణఖేడ్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ పట్టణం లో ఎంఐఎ పార్టీ కార్యాలయంలో శనివారం నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పెన్ గన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు నూతన క్యాలెండర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పెన్ గన్ పత్రిక పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ ఆంజాద్,,జబ్బార్ ఎంఐఎ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి అక్షరం.. ప్రజల పక్షం

**- నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన చైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్**



నారాయణ ఖేడ్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా పెన్ గన్ పత్రిక ఉంటుందని జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అన్నారు.శనివారం వారు పెన్ గన్ నూతన క్యాలెండర్ విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పెన్ గన్ పత్రిక ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమని అన్నారు.. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం, శ్రీనివాస్, విలేకరులు టి రవి,దుమ్మ రాజ్, లక్ష్మణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకునే పాఠశాలలో కూలీలుగా మారిన విద్యార్థులు



సంగారెడ్డి ప్రతినిది,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : విద్యాబుద్ధులు నేర్చుకో వాల్సిన విద్యార్థులతో తట్ట,పార చేత పట్టించి దినసరి కూలీల మాదిరిగా విద్యార్థుల చేతులు కాయలు కాసేలా మట్టిపనులు చేయించిన ఘటన తాజాగా సంగారెడ్డి జిల్లా మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వెలుగు చూసింది. పాఠశాలలో విద్యార్థులను విద్యావంతులుగా మార్చా ల్సిన ఉపాధ్యాయులు కూలీలుగా మారుస్తున్నా రన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాల ప్రహరీగోడ కూలిపోవడంతో అటు నుండి విద్యార్థులు బయటికి వెళ్తున్నారని....ఆ ప్రాంతంలో పహరి గోడ కట్టేందుకు కూలీలను పెట్టి పనిచేయించుకుంటే ఖర్చు అవుతుందని కక్కుర్తి పడి విద్యార్థులతో తట్ట, పార పట్టించి, చిన్నారుల చేతులకు కాయాలు కాసే పనులు చేయిస్తున్నారు. బాలల కార్మిక వ్యవస్థను నిర్మించడం కోసం ప్రభుత్వం చట్టాలు చేసిన అవి అమలు కావడం లేదు అని అనడానికి ఇది ఒక నిదర్శనం.

# ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పట్ల రమేష్ ఎన్నిక



ఉమ్మడి వరంగల్ జిల్లా ,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : ధర్మసాగర్ తాటికాయల గ్రామ ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పట్ల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం యూనియన్ సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో పట్ల రమేష్ అధ్యక్షుడిగా, పెసరు యాదగిరి ఉపాధ్యక్షుడిగా, ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా, పట్ల నర్సయ్య కోశాధికారిగా, ఎస్.డి. సయ్యద్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా, కనుకటి రవీందర్, నల్ల అశోక్, ఎర్ర వెంకటస్వామి సలహాదారులుగా ఎంపికయ్యారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పట్ల రమేష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగుంట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రి దామోదర రాజనర్సింహ కు వినతి




అందోల్,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : ఆందోల్ మండలంలోని రెండవ పెద్ద గ్రామము అయిన నేరడిగుంట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రి దామోదర రాజనర్సింహ కు విన్నవిస్తున్నారు గ్రామ ప్రజలు. ఇచ్చిన మాట తప్పని నేతగా పేరు ఉన్న ఒకే ఒక నేత మంత్రి దామోదర రాజనర్సింహ అని అలాంటి నాయకుడు నేరడిగుంట గ్రామం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రజా పాలనలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేపు ముహూర్తం పెట్టింది ప్రభుత్వం. అందులో భాగంగా రేపు నేరడిగుంట గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు గ్రానం నుండే మొదలు కాబట్టి దయచేసి ఈ హామీ ఇచ్చి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని కోరుకుంటున్నారు.

పెన్ గన్
తెలుగు దిన పత్రిక
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనాల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
ఫోన్ నెంబర్ : 9441284927



# పేదలకు అండ.. ఎర్రజెండా..





- కార్మికులు, కర్షకులు,పేద వర్గాల హక్కుల సాధన కోసం కేంద్రంతో కొట్లాడే పార్టీ సీపీఎం
- రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మోదీ సర్కార్
- నిమ్జ్ పేరుతో పేదల భూములు గుంజుకుంటే ఊరుకోం
- కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి
- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు
- దేశంలో సీపీఎం ఒక్కటే కార్మికవర్గ పార్టీ : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- సంగారెడ్డిలో సీపీఎం నేతల భారీ ర్యాలీ
- ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పట్టణం రాష్ట్ర 4వ మహాసభలకు తరలివచ్చిన సీపీఎం నాయకులు, కార్మికులు
- ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ

**సంగారెడ్డి పట్టణంలో సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలు అట్టహాసంగా జరిగాయి.. ముందుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబీ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొని ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీపీఎం ముఖ్య నేతలు ప్రసంగించారు. పేదలు, కార్మికులు, కర్షకుల హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అన్నారు. 10 వేలు, 12 వేల వేతనంతో కార్మికులు ఎలా జీవించగలుగుతారని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్లో నిమ్జ్ కోసం ప్రభుత్వం బలవంతంగా 12,500 ఎకరాల భూమిని గుంజుకుంటే.. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బాధితులకు అండగా నిలవలేదని, సీపీఎం మాత్రమే పేదలకు అండగా నిలబడి స్థానికంగా ఉద్యమాలు చేస్తూనే హై కోర్టులో న్యాయ పోరాటం చేసి ఆ జీవోలను రద్దు చేయించిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ సర్కాన్ ఖూని చేయాలని చేస్తుందని మండిపడ్డారు.**

సంగారెడ్డి,జనవరి 26 ( పెన్ గన్ న్యూస్ ) : పేదలు, కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అని సీపీఎం పొలిట్ బ్యూరో, సభ్యురాలు బృందా కారత్ అన్నారు. సీపీఐ (ఎం) రాష్ట్ర 4వ సీపీఐ(ఎం) మహా సభలను సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సందర్భం గా మొదటగా సంగారెడ్డి ఐబీ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు సీపీఐ (ఎం) నాయకులూ కార్యకర్తలు భారి ర్యాలినీ నిర్వహి ంచారు. అనంతరం సంగారెడ్డి పిఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభలకు వచ్చిన సోదర సోదరీమణులకు స్వాగతం అంటూ ఆమె తెలుగులో ప్రసంగం మొదలు పెట్టారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎర్రజెండా చేతబూని ఎంతో మంది పోరుబాట పట్టారనిన్నారు. నిజాము, బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేసింది ఎర్రజెండానే అన్నారు. ఆ పోరాటానికి గొప్ప చరిత్ర ఉంది.. వారి త్యాగాలను.. వారిచ్చిన జెండాను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఈ మహాసభను కార్మికులు తమ సొంత డబ్బులతో నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. కార్మికులు, రైతులు కలిసి పోరాటం చేస్తేనే భవిష్యత్ మనుగడ సాధ్యమవుతుందని.. లేదంటే అణచివేతలకు గురిచేసేందకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతుందని.. దీంతో కార్మికులను దోపిడీ చేయడం తీవ్రమవుతున్నదన్నారు. పెట్టుబడిదారుల ఆస్తులు 400 రెట్లు పెరిగాయన్నారు. కార్మికులు మాత్రం పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పదివేలు, 12వేలతో కార్మికులు ఎలా జీవించగలుగుతారని, కనీస వేతనాలు ఎందుక పెంచడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక వాడతోపాటు ఇతర ప్రాంతాల్లో 4 వేల పరిశ్రమల్లో వలస కార్మికులు పని చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అండతో పారిశ్రామిక వేత్తలు రోజుకు 13 గంటలు పనిచేయని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు ఉద్యమానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు 3 లక్షల కోట్లు మాఫీ చేశారు కానీ.. అంగన్వాడి, ఆశావర్కర్, భోజనం కార్మికులకు జీతాలు పెంచడంలేదని ఎద్దేవా చేశారు. రోజురోజుకు నిత్యావసర ఆకాశాన్నంటుతుంటూ పేదలు ఎలా పూటగడుపుతారని.. పెంచిన ధరలను నియంత్రించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని మండిపడ్డారు. దేశంలో బీజేపీ సర్కార్ రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తేవాలని చూస్తున్నారన్నారు. అంబేద్కర్ అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి.. ఆయన గుండెలో అదానీ, అంబానీ ఉన్నారన్నారు. లౌకికవాదం పైన, రాజ్యాంగం పైన, సామ్యవాదం పైన, వారికి విశ్వాసం లేని వారు నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. ప్రజలను విభజించి పాలిస్తున్నారు. దేశంలో హిందూ – ముస్లిం, ఆదివాసి గిరిజన, దళితులు అని విభజన చేసి.. విభజించి పాలించే కుట్ర జరుగుతుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఇండియా కూటమి ఏర్పాటు చేశామని, ఇండియా కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పాలన ఆదర్శంగా ఉందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఐటీలో 12 గంటలు పనిచేయాలని ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొస్తున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బీజేపీ చెబుతున్న సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పోరాడటం లేదని, పోరాటాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగాలన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్.. సిపిఐ ఎం జిందాబాద్.. అంటూ ప్రసంగాన్ని ముగించారు. మోడీతో కొట్లాడని సీఎంలకు విలువ లేదు : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు మాత్రమే అమలైందని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఆర్టీసీ బస్సులను ప్రైవేటు పరం చేసి ప్రజలకు బస్సులు లేకుండా చేస్తున్నారన్నారు. కేంద్రం ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా వత్తాలు పలుకుతుందని, అన్యాయాన్ని ఎదిరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చి విధానాలను సీపీఎం పార్టీ మాత్రమే ప్రశ్నిస్తుందన్నారు. మోడీతో కొట్లాడని సీఎంలకు విలువ లేదని ఎద్దేవ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు శ్రీకారం చుడితే సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు సైతం సిద్ధంగా ఉన్నామన్నారు. రాజ్యాంగాన్ని మోడీ ఖుని చేస్తున్నారు: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ సర్కాన్ ఖూని చేయాలని చేస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయని, పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ తమ మాత్రం ఉపయోగపడడం లేదన్నారు. సీపీఎం పేదల కోసం, ఆస్తులను పెంచుకునే పనిలో పడ్డాయి తప్ప దేశ అభివృద్ధికి ఏ ఒకప్పుడు అంబాని ఆస్తి లక్ష కోట్లు కాగా.. ఇపుడు రూ.8 లక్షల సామాన్యులు, రైతులు, కార్మికుల కోసం పని చేస్తుందన్నారు. కోట్లకు చేరిందన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను పోరాటాలు చేసిన పార్టీ సీపీఎం అన్నారు. రాజ్యాంగాన్ని తమకు తీసుకొస్తే ఊరుకోబోమన్నారు. దున్నేవాడికి భూమి కావాలని అనుకూలంగా మార్చుకుందనేకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. దేశంలో కార్మికులకు హక్కులు ఉండవు, ఉద్యమాలు చేసే హక్కు ఉండదు, మోడీని విమర్శిస్తే జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులు, కేంద్రం పన్నుల్లో 50 శాతం వాటా కావాలని పోరాటం చేస్తున్నామన్నారు. విద్యా, వైద్యం హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే అన్నారు. ఈ సమావేశంలో భారి సంఖ్యలో వివిధ జిల్లాల నుండి వచ్చిన సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272